RNI-TELTEL/2017/72695

8 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :154

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## కేసీఆర్ కు సీఎం హెూదా సోనియమ్మ బిక్ష

రాబోవు ఎన్నికల్లో ఫామ్ హౌస్ కే కల్వకుంట్ల కుటుంబం పరిమితం

తెలంగాణ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం

ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చి

హెల్త్ కార్డులు పంపిణీ చేసిన పొంగులేటి



హైదరాబాద్(శుభ తెలంగాణ): కేసీఆర్ కు సీఎం హెదా కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ బిక్ష అని తెలంగాణ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఆమె పెట్టిన బిక్షతోనే నేడు ఆ సీట్లో కూర్చొని అధికార మదాన్ని ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో సోమవారం జరిగిన ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ యూనియన్లో లేరనే నెపంతో తమ యూనియన్ ఆటో డ్రైవర్ల పై అధికార పార్టీ పెట్టే ఇబ్బందులు, వేధింపులను ఎదుర్కొనేందుకు కొత్తగా లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా అధికార పార్టీ నేతల వేధింపులను న్యాయపరంగా ఎదుర్కొనేందుకు అయ్యే ప్రతి ఖర్చు ఇక నుంచి పార్టీ తరుపున తానే

వివరాలు 2లో..



### గద్దర్ అంతిమయాత్రలో విషాదం...

### సియాసత్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ గుండెపోటుతో మృతి

- గద్దర్ కు అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన జహీరుద్దీన్ అలీఖాన్
- గద్దర్ అంతిమయాత్రలో తీవ్ర అస్వస్థతకు గురైన వైనం
- కిందపడ్డ ఆయనను ఆసుపత్రికి తరలించిన ఇతరులు
- మరణించినట్టు నిర్ధారించిన వైద్యులు

వివరాలు 2లో..



# ఇక సెలవు

## గద్దర్‌కు కన్నీటి వీడ్కోలు

మహాబోధి పాఠశాల ఆవరణలో అంత్యక్రియలు

బౌద్ధ సంప్రదాయం ప్రకారం నిర్వహణ

ఎల్బీ స్టేడియం నుంచి ప్రారంభమైన గద్దర్ అంతిమయాత్ర

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

హైదరాబాద్(శుభ తెలంగాణ): విప్లవ వీరుడు గద్దర్ అంత్యక్రియలు ముగిశాయి. అల్వాల్ లోని మహాబోధి విద్యాలయంలో ప్రభుత్వ లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు జరిగాయి. పోలీసులు గౌరవ వందనం చేసి.. గాల్లోకి మూడు రౌండ్ లు కాల్పులు జరిపారు. భౌద్ధ సంప్రదాయం ప్రకారం గద్దర్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అంత్యక్రియలకు అభిమానులు భారీగా తరలి రావడంతో స్కూల్ బయట తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సియాసత్ ఉర్దూ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ కన్నుమూశారు. గద్దర్ అంత్యక్రియలకు పలువురు మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సీతక్క, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి ఇలా పార్టీలకతీతంగా నేతలు గద్దర్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

వివరాలు 2లో..

### గద్దర్ కు నివాళి అర్పించిన సీఎం కేసీఆర్



ప్రజాగాయకుడు గద్దర్ భౌతిక కాయానికి సీఎం కేసీఆర్ నివాళి అర్పించారు. అల్వాల్ లోని గద్దర్ ఇంటికి వచ్చిన కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేసీఆర్

వివరాలు 2లో..

## గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థ అమలు ముఖ్యం



హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశంలోని గ్రామాల్లో గ్రా మపంచాయ తీరాజ్ వ్యవ స్థను తప్పకుండా అమలు చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. హర్యా నాలో ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రాంతీయ పంచాయతీరాజ్ కౌన్సిల్‌లో బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు.

వివరాలు 2లో..

## మళ్లీ ఎంపీగా లోక్‌సభలో అడుగుపెట్టిన రాహుల్..



- కేంద్రంపై అవిశ్వాస తీర్మానానికి ముందు కీలక పరిణామం
- 4 నెలల తర్వాత పార్లమెంటుకు వచ్చిన రాహుల్ గాంధీ
- మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళి అర్పించిన కాంగ్రెస్ అగ్రనేత
- రేపు లోక్ సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చ

వివరాలు 2లో..

## 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2023కు లోక్‌సభ ఆమోదం

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో మరో కీలక బిల్లుకు ఆమోదం

పౌరుల డిజిటల్ హక్కులు బలోపేతం అవుతాయంటున్న కేంద్రం

వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం చేసే కంపెనీలపై చర్యలకు వీలుంటుందని వెల్లడి

లోక్ సభలో మూజువాణి పద్ధతిలో ఓటింగ్.. ఆమోదం

హైదరాబాద్(శుభ తెలంగాణ): పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో మరో కీలక బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. దేశ పౌరుల డేటా దుర్వినియోగానికి పాల్పడే కంపెనీలపై కఠిన చర్యలకు వీలు కల్పించే ఈ బిల్లుకు లోక్ సభలో మెజారిటీ సభ్యుల మద్దతు లభించింది. ఈ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్

వివరాలు 2లో..



## ప్రసాదాల తయారీ నెయ్యి ప్లాంట్ కోసం రూ.5 కోట్లు

- పాలకమండలి నిర్ణయాలను వెల్లడించిన వైవీ సుబ్బారెడ్డి
- భక్తుల సౌకర్యం కోసం రూ.4 కోట్లతో షెడ్ల ఏర్పాటు
- పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద క్యూ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రూ.23.5 కోట్లు

వివరాలు 2లో..





## రాబోయే మూడేళ్లలో హైదరాబాద్ రూపురేఖలు మారుస్తం

హైదరాబాద్(శుభ తెలంగాణ): రాబోయే మూడేళ్లలో హైదరాబాద్ రూపు రేఖలు మారిపోతాయన్నారు మంత్రి కేటీఆర్.. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ ను సీఎం కేసీఆర్ అభివృద్ధి చేసే యోచనలో ఉన్నారని చెప్పారు. జీహెచ్ఎంసీ మీటింగ్ లో పాల్గొన్న ఆయన.. మూసీ నది సుందరీకరణ, నది ఒడ్డున ట్రామ్, నదిపైన స్లై ఓవర్లు నిర్మించాలన్నారు. కొండపోచమ్మ సాగర్ నుంచి ఉస్మాన్ సాగర్ కు నీళ్లు తరలించవచ్చన్నారు. ఉస్మాన్ సాగర్ నుంచి నీళ్లు వదిలితే మురుగు కాకుండా మంచినీళ్లు పారుతాయని చెప్పారు. పాత బస్తీ రోడ్ల విస్తరణ సమస్యలకు కేటాయించిన రూ.150కోట్లను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు కేటీఆర్. ఓల్డ్ సిటీలో ప్రజలతో మమేకమై పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. మూసీ నదిపై 14 బ్రిడ్జ్ లకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామని.. త్వరలోనే టెండర్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు ఒక వైపు నుంచి మరోవైపు ను కలుపుతూ సిటీ మధ్య నుంచి 4, 6 లేన్ల ఎక్స్‌ప్రెస్ వే ప్రణాళిక ఉందని చెప్పారు కేటీఆర్.

## సాయం రాకపోతే నాకే చెప్పండి..

### వరద ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటన

- 2025 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం: వైఎస్ జగన్
- గొమ్ముగూడెంలో ముంపు బాధితులతో సమావేశమైన జగన్
- ఏ బాధ వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందన్న సీఎం



హైదరాబాద్(శుభ తెలంగాణ): 2025 ఆగస్ట్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తాము ప్రస్తుతం కొత్త డయాఫ్రమ్ వాల్ కట్టడంతో పాటు స్పిల్ వే పనులు పూర్తి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పోలవరం ఆలస్యమైందన్నారు. వారు స్పిల్ వే కట్టకుండానే డయాఫ్రమ్ వాల్ కట్టారన్నారు. కాఫర్ డ్యామ్ పూర్తి చేయకపోవడం వల్ల గ్రామాలు ముంపుకు గురవుతున్నాయన్నారు. పోలవరం ముంపు గ్రామాలను

వివరాలు 2లో..

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు

## సుప్రీంకోర్టులో ఊరట

వనమా ఎన్నిక చెల్లదంటూ తీర్పునిచ్చిన టీఎస్ హైకోర్ట్

హైకోర్ట్ తీర్పుపై స్టే విధించిన సుప్రీంకోర్ట్

తదుపరి తీర్పు నాలుగు వారాలకు వాయిదా

వివరాలు 2లో..



# కేసీఆర్ కు సీఎం హోదా సోనియమ్మ బిక్ష

- మొదటి పేజి తరువాయి

భరిస్తానని తెలిపారు. అదేవిధంగా కిమ్స్ ఆసుపత్రి తరుపున 50శాతం రాయితీతో కూడిన హెల్త్ కార్డులను ఇస్తున్నట్లు ప్రకటించి వెంటనే వాటి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా యూనియన్ లతో సంబంధం లేకుండా ప్రతి ఆటో డ్రైవర్కు పార్టీ తరుపున ఇన్సూరెన్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియ తక్షణమే అమల్లోకి వస్తుందన్నారు. ఆటో డ్రైవర్ సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆటో డ్రైవర్ సోదరులకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేయడంతో పాటు బీఆర్ఎస్ కెవీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామ చేసిన సత్తార్ మియాను, మరికొంత మంది బీఆర్ఎస్, ఇతర పార్టీల ఆటో యూనియన్ నాయకులను, ఆటో డ్రైవర్లను ఐ ఎన్ టీ యూ సీ కండువా కప్పి ఆహ్వానించారు.

**రాబోవు ఎన్నికల్లో ఫామ్ హౌస్ కే కల్వకుంట్ల కుటుంబం పరిమితం**

సమావేశ ప్రారంభానికి ముందు ప్రజా గాయకుడు గద్దర్ కు రెండు నిమిషాల పాటు నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఫామ్ హౌస్ కే కల్వకుంట్ల కుటుంబం పరిమితం అవ్వడం ఖాయమన్నారు. ఎన్నికలకు ముందే కేసీఆర్ కు ఆర్టీసీ ఉద్యోగులు, రైతులు గుర్తుకొచ్చారా అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఎన్నో ఉన్నా వాటన్నింటిని పక్కన పెట్టి ఈ



రెండిటిపైనే దృష్టిసారించడం విడ్డూరమన్నారు. రైతులకు రుణమాఫీ ప్రకటన చేసి తొమ్మిదేళ్లు దాటిందన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్న సమయంలో వారిని దూషించిన ముఖ్యమంత్రి నేడు వారిపై కపట ప్రేమ చూపించడం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. దళిత బంధు, బీసీ బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇలా ఎన్నో హామీలను గాలికొదిలేశారని విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆ విషయాన్ని కేసీఆర్ గ్రహించి ఎన్నికల స్టంట్ లను ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు రెండు లక్షల రూపాయాల రుణమాఫీతో పాటు ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తీసుకుంటుందన్నారు. ఐ ఎన్ టీ యూ సీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోరం కనకయ్య, ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, పార్టీ రాష్ట్ర నాయకురాలు బేబి స్వర్ణకుమారి, మాజీ డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మిక్కిలినేని నరేంద్ర, దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, ఎం.డీ. ముస్తఫా, పల్లెబోయిన చంద్రయ్య, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, దుంపల రవికుమార్, మియాభాయ్, ఇమామ్ భాయ్, కొంగర జ్యోతిర్మయి, బోడా శ్రావణ్ కుమార్, కొప్పెర ఉపేందర్, ఐ ఎన్ టీ యూ సీ జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, సిహెచ్. విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు సుప్రీంకోర్టులో ఊరట

హైదరాబాద్ :బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరా వుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయన ఎమ్మెల్యే పదవిపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. 15 రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలంటూ ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. వనమా ఎన్నిక చెల్లదంటూ గత నెల 25న తెలంగాణ హైకోర్టు తీర్పును వెలువరించింది. ఎన్నికల అఫిడవిట్ లో తప్పుడు వివరాలను సమర్పించి నందుకు ఆయన ఎన్నిక చెల్లదని పేర్కొంది. అంతేకాదు రూ. 5 లక్షల జరిమానా కూడా విధించింది. 2018 డిసెంబర్ 12 నుంచి కొత్తగూడెం ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావు కొనసాగుతారని తెలిపింది. ఈ నేపథ్యంలో వనమా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన వనమా ఆ తర్వాత బీఆర్ఎస్ లో చేరారు.

## నిజామాబాద్‌లో రూ. 50 కోట్లతో ఐటీ టవర్.. శిక్షణతో పాటు ఉద్యోగాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): నిజామాబాద్ లో 750 సీట్స్ తో ఐటీ టవర్ ఏర్పాటు కాబోతుందని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఇందులో భాగంగా వంద సీట్లు కేటాయిం చామన్నారు. నిరుద్యోగులకు శిక్షణతో పాటు ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ఆమె చెప్పారు.

10 వతరగతి నుంచి పీజీ వరకు చదివిన వారికి ఇందులో ఉద్యోగాలు కల్పించనున్నామని వెల్లడించారు.

5వందలకుపైగా కంపెనీలు %టూూఖ% తో అనుసంధానం అయ్యాయని ప్రకటించారు. టాస్క్ లో రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి ప్రతినెల జాబ్ మేళా నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఆగస్టు 29న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. నిజామాబాద్ లో 2023 ఆగస్టు 9న బుధవారం ప్రారంభం కాబోతున్న ఐటీ టవర్ ను ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్‌లో నిర్మిస్తున్న ఐటీ టవర్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. టవర్ ఆధునిక వాస్తుశిల్పం, విశాలమైన గదులను కలిగి ఉంది. కంపెనీలకు కార్పొరేట్ ప్రధాన కార్యాలయంగా ఈ ఐటీ టవర్ ఉపయోగపడుతుంది. ఐటీ టవర్ ప్రారంభోత్సవం 2023 ఆగస్టు 9న బుధవారం ప్రారంభం కాబోతుంది. నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో, బైపాస్ రోడ్డుకు ఆనుకుని 3.5 ఎకరాల క్యాంపస్‌లో ఐటీ టవర్ ఉంది. 49,460 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ టవర్‌ను రూ. 50 కోట్ల పెట్టుబడితో నిర్మించారు. టవర్ ఒక ఎకరం స్థలంలో నిర్మించబడింది, భవిష్యత్తులో సంభావ్య విస్తరణ కోసం అదనంగా 2.5 ఎకరాల భూమిని వదిలివేసింది. ఈ మిగులు స్థలం పార్కింగ్, లాన్‌లు, ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతుంది.

## ఇక సెలవు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కవులు, కళాకారులు, ప్రజాసంఘాలు, అభిమానులు గద్దర్ ను చివరి చూపు చూడటానికి భారీగా తరలివచ్చారు. అంతకుమందు గద్దర్ ఇంటి వద్ద ఆయన భౌతిక కాయానికి సీఎం కేసీఆర్ నివాళి అర్పించారు. గద్దర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేసీఆర్ వెంట హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎల్బీ స్టేడియం నుంచి అంబేద్కర్ విగ్రహం, గన్ పార్క్, జేబీఎస్ మీదుగా అల్వాల్ వరకు గద్దర్ అంతిమ యాత్ర జరిగింది. 17కి.మీ మేర దాదాపు ఏడు గంటల పాటు అంతిమ యాత్ర జరిగింది. అభిమానులు, కవులు కళాకారులు భారీగా తరలివచ్చారు. రోడ్లన్ని కిక్కిరిసిపోయాయి.ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధితో గత కొన్ని రోజులుగా అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గద్దర్ ఆగస్టు 6న మధ్నాహ్నం తుదిశ్వాస విడిచారు.

## గద్దర్ అంతిమయాత్రలో విషాదం... సియాసత్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ గుండెపోటుతో మృతి

హైదరాబాద్ :ప్రజా గాయకుడు గద్దర్ అంతిమయాత్రలో విషాదం చోటుచేసుకుంది. గద్దర్ అంతిమయాత్రలో పాల్గొన్న ప్రముఖ ఉర్దూ పత్రిక సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ గుండెపోటుతో మరణించారు.

జహీరుద్దీన్ అలీఖాన్... గద్దర్ కు అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. గద్దర్ భౌతికకాయం ఎల్బీ స్టేడియం నుంచి ఇంటికి తీసుకువచ్చే క్రమంలో ఆయన వాహనం వెంటే ఉన్నారు. కాగా, గద్దర్ అంతిమయాత్రకు భారీగా ప్రజలు తరలి రాగా, అంతిమయాత్ర ప్రారంభమైన సమయంలో తోపులాట చోటుచేసుకుంది. దాంతో, జహీరుద్దీన్ అలీఖాన్ ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరయ్యారు. తీవ్ర అస్వస్థతకు గురై కిందపడిపోయిన ఆయనను ఇతరులు ఆసుపత్రికి తరలించారు. ఆయన మరణించినట్టు వైద్యులు తెలిపారు. జహీరుద్దీన్ అలీఖాన్ గుండెపోటుకు గురై ఉంటాడని భావిస్తున్నారు.

## సాయం రాకపోతే నాకే చెప్పండి..

- మొదటి పేజి తరువాయి

సందర్శించిన జగన్ గొమ్ముగూడెంలో ముంపు బాధితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత ప్రభుత్వాల కంటే భిన్నంగా తాము ముందుకు సాగుతున్నామన్నారు. ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలపై కలెక్టర్‌లకు అన్ని రకాల ఆదేశాలు ఇచ్చామన్నారు. చంద్రబాబు నిర్వాకం వల్ల పోలవరం ప్రాజెక్టు ఆలస్యమైందన్నారు. వరద సహాయక చర్యల్లో ఎక్కడైనా పొరపాటు జరిగితే పరిష్కరిస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టులో మూడు దశల్లో నీళ్లు నింపుతామన్నారు. చంద్రబాబు హయాంలో ఇష్టం వచ్చినట్లు ప్లానింగ్ లేకుండా కట్టారని చెప్పారు. అందుకే ముంపు సమస్య అన్నారు. ఏ బాధ వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పోలవరం ప్రాజెక్టును తాము ఎందుకు త్వరగా పూర్తి చేయలేకపోతున్నామో కూడా జగన్ తెలిపారు. 2013-14 ధరలతో ఇప్పుడు ఎలా పూర్తి చేస్తామన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామని, ఈ కేంద్రం నిధులకు తోడు రాష్ట్రం నిధులతో పూర్తి చేస్తామన్నారు. ప్రాజెక్టు విషయంలో సవరించిన అంచనాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉందన్నారు. కేంద్రం ఈ విషయంలో సానుకూలంగా ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వం క్రెడిట్ కోసం ఆలోచించడం లేదన్నారు. జనవరి నాటికి రూ.5,200 కోట్లు వచ్చేలా చూస్తామన్నారు.

పోలవరం ముంపు బాధితులందరికీ న్యాయం చేస్తామని జగన్ చెప్పారు. వరదలతో ఇళ్లు దెబ్బతింటే సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఏ ఒక్కరూ సాయం అందలేదని చెప్పవద్దన్నారు. వరద బాధితులకు సాయం అందకుంటే ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. లిడార్ సర్వే సైంటిఫిక్‌గా జరిగిందని, అందరికీ న్యాయం జరుగుతుందన్నారు.

వరద బాధితులందరికీ సాయం అందేలా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సీఎం జగన్ తెలిపారు. సహాయక చర్యల కోసం అధికారులకు తగిన సమయం ఇచ్చామని..నష్ట పరిహారం పక్కాగా అందేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. అధికారులు వారంపాటు గ్రామాల్లోనే ఉండి.. వరద బాధితులకు నిత్యవసరాలు అందించారన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కూనవరం వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ( ఆగస్టు 7) పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, సహాయక చర్యలపై కూనవరం, వీఆర్‌పురం మండలాల బాధిత గ్రామాల ప్రజలతో మాట్లాడారు.

**ఆ ఆరాటం ప్రభుత్వానికి లేదు**

వరదల వల్ల ఇళ్లు దెబ్బతిన్న వారికి రూ. 10 వేలు ఇవ్వాలని, ఇళ్లలోకి నీరు వచ్చిన వారికి రూ. 2 వేలు ఆర్థికసాయం ఇచ్చామని సీఎం జగన్ పేర్కొన్నారు. వరద సాయం అందకుంటే ఇక్కడికి వచ్చి తనకు చెప్పాలని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వరద సాయం అందలేదని ఒక్క ఫిర్యాదు రాలేదని, వరద బాధితులందరికీ

సాయం అందించారని తెలిపారు. ప్రతి ఒక్కరికి మంచి జరగాలన్నదే తమ ప్రభుత్వ తాపత్రయమని.. డబ్బులు మిగుల్చుకోవాలనే ఆరాటం తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. కొన్ని రోజుల కిందట గోదావరి నది పొంగి వరద వచ్చిన పరిస్థితుల్లో దాదాపు 16 లక్షల క్యూసెక్కుల నీళ్లు వచ్చాయన్నారు. మన ప్రాంతాలకు ఎక్కడెక్కడ దెబ్బ తగిలి నష్టం జరిగిందో ఆ నష్టానికి సంబంధించి కలెక్టర్‌కు వరద వచ్చినప్పుడే ఆదేశాలు ఇచ్చాం. మొట్టమొదటి సారిగా వరదలు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు గతానికంటే భిన్నంగా ఉందని సీఎం జగన్ తెలిపారు

సాయం అందలేదనే మాట రావొద్దని ఆదేశించాం వైసీపీ ప్రభుత్వంలో ఎవరికి ఎప్పుడు ఏ నష్టం వచ్చినా కూడా అది ఏ ఫోటోల కోసమో లేకపోతే అప్పటికప్పుడు వచ్చి అధికార యంత్రాంగం అంతా నా చుట్టూ తిరుగుతున్నట్లు చేయడమో చేయలేదు. అధికారులకు కావాల్సిన వనరులు ఇచ్చి వారం రోజులపాటు సహాయ కార్యక్రమాలకు ఏ మాత్రం ఆలస్యం కాకుండా చేయాలని చెప్పానన్నారు. కలెక్టర్లకు సదుపాయాలు ఇచ్చి, గ్రామ సచివాలయాల వాలంటీర్ల వరకు అందరనీ యాక్టివేట్ చేశామని తెలిపారు. వారం రోజుల తర్వాత మళ్లీ వస్తాను... గ్రామాల్లో తిరిగినప్పుడు మాకు రావాల్సిన సాయం అందలేదనే మాట ఎవరైనా అంటే అది బాగుండదని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## గద్దర్ కు నివాళి అర్పించిన సీఎం కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

వెంట మంత్రి హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ,పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. కాసేపట్లో మహాభోది స్కూల్ గ్రౌండ్ లో ప్రభుత్వ లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు జరగనున్నాయి.

అంతకుముందు ఎల్బీ స్టేడియం నుంచి అంబేద్కర్ విగ్రహం, గన్ పార్క్, ప్యాట్నీ, జేబీఎస్ మీదుగా అల్వాల్ వరకు గద్దర్ అంతిమ యాత్ర జరిగింది. దాదాపు ఏడు గంటల పాటు అంతిమ యాత్ర జరిగింది. గద్దర్ కడచూపు కోసం అభిమానులు, కవులు కళాకారులు భారీగా తరలివచ్చారు. రోడ్లన్ని కిక్కిరిసి పోయాయి. ఊపిరితిత్తులు, గుండె సంబంధిత వ్యాధితో గత కొన్ని రోజులుగా అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందిన గద్దర్ ఆగస్టు 6 మధ్నాహ్నం తుదిశ్వాస విడిచారు.

## సీఎం పదవి నన్ను వదిలి పెట్టడం లేదు

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను సీఎం పదవిని వదులుకోవాలని భావిస్తున్నానని, కానీ ఈ పదవి తనను వదిలి పెట్టడం లేదన్నారు. పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. కొత్త జిల్లాల స్థాపన సందర్భంగా జైపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఈ పదవిని వదులుకోవాలని నా మనసులో ఉంది.. కానీ ఈ పదవి నన్ను వదిలి పెట్టడం లేదన్నారు. ప్రతి మాట ఆలోచించిన తర్వాతే మాట్లాడుతా నన్నారు. సీఎం పదవిని వదిలేస్తానని చెప్పడానికి ధైర్యం కావాలన్నారు. తనను మూడోసారి సీఎంగా ఎంపిక చేశార ని, ఇది సామాన్యమైన విషయం కాదన్నారు. వచ్చే ఎన్నిక ల్లో మళ్లీ గెలిస్తే విజన్ 2030ని అమలు చేస్తామన్నారు. తాను ప్రవేశపెట్టిన సంస్కరణల వల్లే రాజస్థాన్ బలమైన రాష్ట్రంగా ఎదిగిందన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించినప్పటి నుండి ఈ పదవి కోసం సచిన్ పైలట్‌తో వివాదం నెలకొంది. పార్టీ అగ్రనాయకత్వం సచిన్ పైలట్‌కు నచ్చజెప్పి గెహ్లాట్‌ను పీఠంపై కూర్చోబెట్టింది. అయితే తనను సీఎం పదవి విడిచిపెట్టడం లేదని గెహ్లాట్ చెప్పడం ఇటీవలి కాలంలో ఇది రెండోసారి.

## ప్రసాదాల తయారీ నెయ్యి ప్లాంట్ కోసం రూ.5 కోట్లు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అన్నమయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో పలు నిర్ణయాలకు బోర్డు ఆమోదం తెలిపింది. పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మీడియాకు వివరించారు. అలిపిరి నడకమార్గంలో నరసింహస్వామి ఆలయం నుండి మోకాలిమిట్ట వరకు భక్తుల సౌకర్యార్థం షెడ్ల ఏర్పాటుకు రూ.4 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. రూ.24 కోట్లతో రెండు ఘాట్ రోడ్లలో క్రాష్ బారియర్లు ఏర్పాటు చేస్తారు. రూ.2.5 కోట్లతో పీఏసీలో భక్తుల కోసం మరమ్మతు పనులు, రూ.4.5 కోట్లతో నాణ్యత పరిశీలనకు ల్యాబ్ ఆధునికీకరణ, రూ.23.50 కోట్లతో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద క్యూ కాంప్లెక్స్ నిర్మాణం, రూ.3 కోట్లతో శ్రీనివాసం వద్ద సబ్ వే నిర్మాణం, రూ.3.10 కోట్లతో మంగాపురం ఆలయం వద్ద అభివృద్ధి పనులు, రూ.9.85 కోట్లతో వకుళామాత ఆలయం వద్ద అభివృద్ధి పనులు, రూ.2.6 కోట్లతో తిరుమలలో ఔటర్ రింగ్ రోడ్డులో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, శ్రీనివాస సేతు ప్రాజెక్టుకు రూ.118 కోట్ల కేటాయింపు, ఎస్వీ ఆయుర్వేద కళాశాల అభివృద్ధి పనులకు రూ.11.5 కోట్ల కేటాయింపు, రుయాలో టీబీ వార్డు ఏర్పాటుకు రూ.2.20 కోట్ల కేటాయింపు, ఎస్వీ సంగీత కళాశాల అభివృద్ధి పనులకు రూ.11 కోట్లు, తిరుపతిలోని వేశాలమ్మ ఆలయం, పెద్ద గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.1.25 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అలాగే, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌ని టీటీడీ ఆస్థాన విద్వాంసుడిగా మరో మూడేళ్లు పొడిగించారు. టీటీడీ ఆస్తుల పరిరక్షణలో భాగంగా 69 స్థలాలకు కంచె ఏర్పాటుకు రూ.1.25 కోట్లు కేటాయించాలని నిర్ణయించారు. ప్రసాదాల తయారీ కోసం వినియోగించే నెయ్యి ప్లాంట్ ఏర్పాటుకు రూ.5 కోట్లు కేటాయించారు.

## 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2023కు లోక్‌సభ ఆమోదం

- మొదటి పేజి తరువాయి

బిల్లు-2023 ద్వారా దేశ పౌరుల డిజిటల్ హక్కులు బలోపేతం అవుతాయని కేంద్రం చెబుతోంది. ముఖ్యంగా, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం చేసే కంపెనీలపై చర్యలు తీసుకునేందుకు వీలవుతుందన్నది ప్రభుత్వ వాదన. ఈ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం గతవారమే లోక్ సభలో ప్రవేశపెట్టింది. దీనిపై నేడు చర్చ చేపట్టారు. అయితే ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. ఓవైపు విపక్షాల నిరసనలు కొనసాగుతుండగానే మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించి బిల్లును కేంద్రం ఆమోదింపజేసుకుంది. గత గురువారం నాడు ఈ బిల్లును కేంద్ర కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్ సభలో ప్రవేశపెట్టారు. అయితే, వ్యక్తిగత సమాచార గోప్యత ప్రాథమిక హక్కుకు ఈ బిల్లు తూట్లు పొడుస్తుందని విపక్షాలు భగ్గుమన్నాయి. ఈ బిల్లును మొదట స్టాండింగ్ కమిటీ ముందుకు పంపాలని డిమాండ్ చేశాయి. గతేడాది కూడా ఇలాంటిదే బిల్లు తీసుకువచ్చే ప్రయత్నం చేసి, ప్రభుత్వం ఉపసంహరించుకుందని విపక్షాలు గుర్తు చేశాయి. కానీ, ఈసారి మాత్రం కేంద్రం పట్టుబట్టి మరీ బిల్లును ఆమోదింపజేసుకుంది.

## మళ్లీ ఎంపీగా లోక్‌సభలో అడుగుపెట్టిన రాహుల్..

హైదరాబాద్ :కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణ తర్వాత తన ట్విట్టర్ బయోను"మెంబర్ ఆఫ్ పార్లమెంట్"గా మార్చారు. మోదీ ఇంటిపేరుపై వ్యాఖ్యలకు సంబంధించి ఆయనపై దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం కేసుపై దిగువ సభ నుంచి సస్పెన్షన్‌కు గురైన తర్వాత రాహుల్‌గాంధీ బయో గతంలో "డిస్ క్వాలిఫైడ్ ఎంపీ" అని ఉండేది. రాహుల్‌గాంధీ సోమవారం ఎంపీగా లోక్‌సభలో అడుగుపెట్టారు. సర్వోన్నత న్యాయస్థానం స్టేతో లోక్‌సభ సభ్యత్వాన్ని లోక్‌సభ సెక్రటేరియట్ పునరుద్ధరించింది. ఈ నేపథ్యంలో నాలుగు నెలల తర్వాత తొలిసారిగా రాహుల్‌గాంధీ లోక్‌సభలో అడుగుపెట్టారు. లోక్‌సభలోకి వచ్చే ముందు ఆయన పార్లమెంట్ ప్రాంగణంలోని మహాత్మగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు.మోదీ ఇంటిపేరుపై వ్యాఖ్యలకు సంబంధించి ఆయనపై దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం రాహుల్ గాంధీకి విధించిన శిక్షను సుప్రీంకోర్టు శుక్రవారం తాత్కాలికంగా నిలిపివేసింది. కాంగ్రెస్ నాయకుడి వ్యాఖ్యలు మాటలు మంచి అభిరుచితో లేవని, ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి బహిరంగ ప్రసంగాలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ధర్మాసనం పేర్కొందిం. శిక్ష విధించడానికి ట్రయల్ జడ్జి ఎటువంటి కారణం చెప్పలేదని.. తుది తీర్పు పెండింగ్‌లో ఉన్నందున దోషిగా నిర్ధారించే ఉత్తర్వును నిలిపివేయాలని బెంచ్ పేర్కొంది. అనర్హత వేటు వేయడమనేది ప్రజలపై ప్రభావం చూపుతుందని న్యాయస్థానం తన ఉత్తర్వులో పేర్కొంది. ట్రయల్ కోర్టు రాహుల్ గాంధీకి గరిష్టంగా రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో రాహుల్ పార్లమెంటు సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించబడ్డారు. అయితే, శిక్షాకాలం ఒక్కరోజు తక్కువగా ఉండి ఉంటే, ఆయన ఎంపీగా అనర్హత వేటు పడేవారు కాదని సుప్రీంకోర్టు పేర్కొంది. రేపు లోక్‌సభలో జరగనున్న అవిశ్వాస తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీ కీలక వక్తగా ఉంటారని కాంగ్రెస్ తెలిపింది.

## గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థ అమలు ముఖ్యం

- మొదటి పేజి తరువాయి

ఫరీదాబాద్‌లోని సూరజ్‌కుండ్‌లో జరిగిన కార్యక్రమంలో హరియాణా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు ఓపీ ధన్‌ఖడ్ తదితరులతో కలిసి మోడీ పాల్గొన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను బలహీనం చేసిందని ప్రధాని విమర్శించారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు దాటినా గ్రామాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థను అమలు చేయడం ఎంత అవసరమో కాంగ్రెస్‌కు అర్థం కాలేదన్నారు. ఆ తర్వాత ఏర్పాటైన జిల్లా పంచాయతీ వ్యవస్థను కాంగ్రెస్ హయాంలో వాటి భవితవ్యానికి వదిలేసిందని ప్రధాని మోదీ అన్నారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జమ్మూ మరియు కాశ్మీర్‌లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జమ్ము లోయలో మొట్టమొదటిసారిగా పంచాయతీ ఎన్నికల నిర్వహణ అనంతరం గ్రౌండ్ లెవెల్లో ప్రజాస్వామ్యం స్థాపించబడిందని ప్రధాని తెలిపారు. ఆర్టికల్ 370 తొలగించిన తర్వాత, మొదటిసారిగా గ్రామ పంచాయతీ నుండి జిల్లా స్థాయికి ఎన్నికలు జరిగాయన్నారు. వాటి ద్వారా 33 వేల మందికి పైగా స్థానిక ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యారని మోడీ బీజేపీ నేతలకు గుర్తు చేశారు. లోయలో తొలిసారిగా అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్యం ఏర్పడిందని మోడీ తెలిపారు. గ్రామాల్లో కొంత సమయం గడపడం ద్వారా చిన్న ప్రాంతాలతో తమను తాము పరిచయం చేసుకోవాలని ప్రధాని మోడీ బిజెపి కార్యకర్తలను కోరారు. గత 25 ఏళ్ల అనుభవాన్ని కార్యకర్తలను గుర్తు చేసుకోవాలని మోడీ పిలుపునిచ్చారు. బీజేపీ ప్రతినిధిగా, మీరు పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రయోజనాలను సమాజంలోని చివరి వరుసలో ఉన్న చివరి వ్యక్తి వరకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ వారానికి 2 రాత్రులు మీ ప్రాంతంలోని ఏదైనా గ్రామానికి వెళ్లి అక్కడి ప్రజలతో కూర్చోవాలని ప్రధాని మోడీ కార్యకర్తలకు సూచించారు.

# ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని కాపాడిన ప్రకాశం పోలీసులు

- ట్రైనింగ్ ఎస్పీ అంకిత సురాన,ఎస్సై వేంకటేశ్వర నాయక్




**శుభ తెలంగాణ :**సోమవారం మధ్యాహ్నం కంభం మండలానికి చెందిన హమీద్ అనే వ్యక్తి తన అన్న జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోబోతున్నానని తమకు ఫోన్ చేశాడని హమీద్ తన వదినతో కలిసి వచ్చి మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.వెంటనే స్పందించిన ట్రైనింగ్ ఐపీఎస్ అంకిత సురాన ,రూరల్ ఎస్సై వేంకటేశ్వర నాయక్ తన సిబ్బంది మరియు ఐటీ కోర్ టీమ్ సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తిని త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామంలోని నాగార్జునసాగర్ కెనాల్ వద్ద గుర్తించి అతని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు.

# ట్రై సైకిల్ పంపిణీ చేసిన అమ్మ ఫౌండేషన్

- .కన్నీటి పర్యంతమై అమ్మ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెల్పిన కుటుంభస్తులు



**శుభ తెలంగాణ :**ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగునికి ఇచ్చిన మాట ప్రకారం అమ్మఫౌండేషన్ సోమవారం ట్రై సైకిల్ పంపిణీ చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి ప్రకాశం జిల్లా రాచర్ల మండలానికి చెందిన దూది నరసింహులు అనే వ్యక్తి అమ్మఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను సోషల్ మీడియాలో చూసి రాచర్ల మండలం లోని కాలవపల్లి గ్రామంలో తనకు తెలిసిన తల్లితండ్రులు లేని ఓ నిరుపేద కుటుంభం లోని వికలాంగుడు అయిన గురుపుసాల పెద్దిరాజు గురించి అతను ఎదుర్కొంటున్న సమస్యల గురించి అమ్మఫౌండేషన్ వారికి గతంలో తెలిపారు.అలానే ఆ వికలాంగునికి అమ్మ ఫౌండేషన్ ద్వారా సహాయం చేయాలని దూది నరసింహులు కోరగా స్పందించిన అమ్మ ఫౌండేషన్ వికలాంగునికి ఉపయోగకర రీతిలో తగిన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.అయితే ఇచ్చిన మాట ప్రకారం సోమవారం అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు మరియు టీం సభ్యులతో కలసి వికలాంగుడు అయిన గురుపూసాల పెద్దిరాజు స్వగృహానికి వెళ్లి తమ సొంత నిధులతో సుమారు రూ. 9000 విలువచేయుగల ట్రై సైకిల్ భాహుకరించారు.అనంతరం వికలాంగుడు గురువుసాల పెద్దిరాజు మరియు అతని కుటుంభ సభ్యులు అలానే స్థానిక గ్రామస్థులు అమ్మఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేస్తున్న అమ్మ ఫౌండేషన్ వారు మరింత అభివృద్ధి చెంది సమాజానికి ఉపయోగపడాలని స్థానిక గ్రామస్థులు కొనియాడారు.ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ పంధన భూపాల్ మాట్లాడుతూ ఇప్పటివరకు అమ్మ ఫౌండేషన్ ద్వారా 6 మంది వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశామని మరియు సుమారు 100 మందికి పైగా గర్భిణీ మహిళలకు , వృద్ధులకు రక్తదానం , నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి , 300 పైగా సామాజిక సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు.అలానే మీ పరిసర ప్రాంతం గిద్దలూరు నియోజక వర్గంలో ఎవరైనా నిరుపేద కుటుంబంలో వికలాంగులు ఉంటే అమ్మ ఫౌండేషన్ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ బోనేనీ వెంకటేశ్వర్లు జనరల్ సెక్రటరీ పందన బోయినా భూపాల్, చిన్నరాజయ్య , కోటేష్ , అవులయ్య, బాష తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన గ్రంధాలయ కమిటీ సభ్యులు



**శుభ తెలంగాణ** :చిలకలూరిపేట :పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జనవిజ్ఞానవేదిక గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మరణించిన వాగ్గేయ కారుడు గద్దర్ సంస్మరణ కార్యక్రమం జరిగింది. ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పివి సుబ్బారావు అధ్యక్షత వహించి గద్దర్ వ్యక్తిత్వం గురించి మాట్లాడారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఇందులో భాగంగా విప్లవ పాటల గాయకులు గోరంట్ల నారాయణ గద్దర్ రాసిన సినిమా పాటలు పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి నాగుల్ మీరా వలి జెవివి పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు మహాత్మా పూలే సేవ సమితి అద్యక్షులు ఉప్పాల భాస్కరావు చుక్కా విన్సెంట్ పాల్ కస్తూరి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



**శుభ తెలంగాణ :**మాచర్ల నియోజకవర్గంలోకి ప్రవేశించిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర లోకేష్ కి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు పార్టీ కార్యకర్తలు నా గుయకులులిలోకేష్ కి ఘన స్వాగతం పలికిన టిడిపి ఇంఛార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు

# వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో రైతే రాజు- రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి




**శుభ తెలంగాణ :**పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి (బన్నీ) ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో రైతే రాజుగా పరిపాలన సాగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి అన్నారు ఒంగోలు పిడిసిసి బ్యాంక్ చైర్మన్ గా కనిగిరి నియోజకవర్గానికి చెందిన వై ఎం ప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వెనుకబడిన ప్రాంతమని జిల్లా లో పశ్చిమ ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గం కరువు పీడిత ప్రాంతమని అన్నారు ఈ కరువు పీడిత ప్రాంతంలో రైతులు వేసిన పంటకు సరైన ధరలు రాక పంట సరిగా పండక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న మాట వాస్తవం అని అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గ నికి చెందిన వ్యక్తికి పీడీసీసీ బ్యాంకు చైర్మన్ పదవి ఇవ్వడం ద్వారా కనిగిరి నియోజకవర్గం లో మేలు చేకూరుతుందని అన్నారు పి డి సి సి బ్యాంక్ చైర్మన్ వై ఎమ్ ప్రసాద్ రెడ్డి కనిగిరి నియోజకవర్గం రైతులకు రుణాల అవకాశాన్ని మెండుగా కల్పించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా వెనుకబడిన ప్రాంతం నుంచి సహకార బ్యాంకు చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ రెడ్డికి శు భాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

**రుణాలు మంజూరులో కనిగిరి ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వాలి :మాజీ ఎమ్మెల్యే కదిరి**

వెనుక బడిన కనిగిరి ప్రాంతంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు (పిఎసిఎస్ )రుణాలు మంజూరు లో ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కోరారు.పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో వర్షధారం పై రైతులు ఆధారపడి పంటలు సాగు చేస్తారని వారికి అధికంగా రుణాలు ఇవ్వాలని కోరారు .కనిగిరి ప్రాంతానికి చెందిన ప్రసాద్ రెడ్డి కి పిడిసిసి బ్యాంకు చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కృత్ఞతలు తెలియజేసారు.

ప్రకాశం జిల్లా పి.డి.సి.సి. బ్యాంక్ చైర్మన్ గారి ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక పట్టణభివృద్ధిశాఖ మంత్రి ఆదిములపు సురేష్ ,ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జింకే వెంకట రెడ్డి ,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లివెంకాయమ్మ ,ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ,ఎం ఎల్ సి తూమాటి మాధవ్ రావు , ఆంధ్రప్రదేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి , ఆర్య సమాజ చైర్మన్ కుప్పం ప్రసాద్ ,బాలినేని ప్రణీత్ రెడ్డి , బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారు,శంకర్ రెడ్డి గారు,బత్తుల బ్రాహ్మారెడ్డి ,కనిగిరి మాజీ శాసనసభ్యుడు కదిరి బాబురావు , కొడేపి ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు ,కనిగిరి జెడ్పీ టి సి లు దద్దాల నారాయణ యాదవ్,గుంటక తిరుపతి రెడ్డి,ఓకె రెడ్డి, మడతల కస్తూరి రెడ్డి,ఎంపీపీలు రామన తిరుపతి రెడ్డి,ప్రకాశం , కనిగిరి నియోజకవర్గం వైసీపీ నాయకులు సూరసాని మోహన్ రెడ్డి,వీరం రెడ్డి బ్రహ్మ రెడ్డి,కనిగిరి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పులి శాంతి , మార్కెట్ యార్డ్ చైర్మన్ సరితా ,మూలే గోపాల్ రెడ్డి, మండాధి కృష్ణా రెడ్డి, పొలక సుబ్రమణ్యం, సిధారెడ్డి, ప్రకాష్ రెడ్డి, లతీఫ్, వెంకట్రావు, వెంకటేశ్వర రెడ్డి, కరిముళ్ళ, వేణుగోపాల్, ఫణీంద్ర, చైతు, అమర్నాథ్ రెడ్డి,ఇతర నాయకులు కార్యర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ఆత్మీయ సదస్సులో పాల్గొన్న: గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజా రమేష్




**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నుండి జనసేన పార్టీ గుంటూరు జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల ఆత్మీయ సదస్సుకు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోటరాజ రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మైనారిటీలు ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన 300 మంది జనసేన పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీగా కార్యాలయం నుండి బయలుదేరడం జరిగింది ఈ సందర్భంగా రాజారమేష్ మాట్లాడుతూ వైయస్సార్సీపి అధికారం చేపట్టిన నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నా ఎస్టీలు నా ఎస్సీలు నా బీసీలు నా ముస్లిమ్స్ అని అంటూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ నిధులను పక్క దారి మళ్ళించారు అని అన్నారు గత నాలుగేళ్లుగా అణగారిన వర్గాలపై దాడులు మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయని అన్నారు కేవలం వీరిని ఓటు బ్యాంకు గానే చూస్తున్నారని అన్నారు కుల మత ప్రస్తావన లేని రాజకీయం కేవలం జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి సుభాని చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్ సాంబ వెంకటస్వామి జానీ భాష సూర్య సాయి వెంకటేష్ కరిముల్లా వీర మహిళలు పెద్దింటి సుమలత కోటేశ్వరమ్మ మరియు చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం

**శుభ తెలంగాణ :**యడ్లపాడు: మండలం యడ్లపాడు గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఈ 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విడదల రజిని



# దుర్మార్గం రౌడీ పరిపాలనకు వ్యతిరేకంగా యువగళం పాదయాత్రలో పాల్గొంటున్న ప్రజానీకం: ప్రత్తిపాటి



**యువగళం ప్రజాగళంగా ముందుకు సాగుతుంది: మాజీ మంత్రి ప్రత్తిపాటి**

**యువగళం పాదయాత్రలో పాల్గొని లోకేశ్‌తో నడిచిన: మాజీ మంత్రి ప్రత్తిపాటి**

**శుభ తెలంగాణ :**పల్నాడు జిల్లా మాచర్ల: నియోజకవర్గం లో లోకేశ్‌బాబు పాదయాత్రకు అడుగడుగునా నీరాజనాలతో జనం బ్రహ్మరథం పడుతున్నారని వేలాదిగా తరలివచ్చిన యువత నినాదాలతో యువగళం యువ'గర్జన'ను తలపిస్తోందని మాజీమంత్రి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు గారు పేర్కొన్నారు కారంపూడి మండలం %డ% గ్రామం వద్ద ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలతో కలిసి లోకేశ్‌తో ప్రత్తిపాటి పాదయాత్రలో పాల్గొన్నారు యువగళం పాదయాత్రకు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు భారీగా తరలివెళ్లారు పల్నాడు జిల్లాలోకి ప్రవేశించిన దగ్గర నుంచి ప్రత్తిపాటి లోకేశ్ వెంటే ఉండి పాదయాత్రలో నడిచారు ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభిస్తోందని అన్నారు తెలుగు తమ్ముళ్ల తోడుగా లోకేశ్ యువగళంతో పల్నాడు ప్రాంతం పులకించిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు దారి పొడవునా వివిధ వర్గాల ప్రజలు దళితులు రైతులు లోకేశ్‌బాబు వద్దకు వచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు ప్రతి గ్రామంలో మహిళలు యువత ఘనస్వాగతం పలుకుతున్నారని లోకేశ్‌ను ఆప్యాయంగా పలకరించేందుకు.. ఆయనతో సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని ప్రత్తిపాటి వెల్లడించారు. బాధితుల కష్టాలను సావధానంగా వింటూ భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

## డ్రైన్ నిర్మాణం కొరకు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్,మునిసిపల్ అధికారులు



**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట: పట్టణంలోని నేషనల్ హైవే వారి ద్వారా హైవే మెయిన్ లైన్ డ్రైన్స్ నిర్మాణం కొరకు ఏఎంజి నుండి గణపవరం డొంక రోడ్డు మరియు విజయ బ్యాంకు నుండి ఒంగోలు బ్రిడ్జి వరకు అసిస్ట నుండి సాయి కార్తిక్ థియేటర్ వరకు డ్రైన్ నిర్మాణం కొరకు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్.రఫాని జాతీయ రహదారి అధికారి ప్రసాద్ అశోక్ జగదీష్ మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట. రాజేంద్రప్రసాద్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్.గోవిందరావు మున్సిపల్ డిఈఈ తోట రమణ సానిటరీ ఇన్స్పెక్టర్స్ ఇస్మాయిల్ శ్రీనివాసరావు పరిశీలించారు.

## జనసేన పార్టీ పి ఏ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సి యం కార్యాలయంలో ఫోర్జరీలు డేటా దుర్వినియోగానికి సీఎం బాధ్యత వహించాలి సమాధానం చెప్పాలి



**శుభ తెలంగాణ :** సీఎం సంతకం ఫోర్జరీ చేసింది ఎవరు సంతకాలు చేసిన ఫైల్స్ ఏమిటీ 225 ఫైల్స్ ముఖ్యమంత్రి డిజిటల్ సంతకం ఫోర్జరీ చేసి బయటకు పంపించినట్లు తెలిసింది బయటికి వెళ్లిన ఫైల్స్ లో అత్యంత కీలకమైన అంశాలు ఇంత పెద్ద విషయం జరిగినా సీఎంఓ స్పందించకపోవడానికి కారణం ఏంటి అసలు ఏం జరిగిందో ముఖ్యమంత్రి బయటకు ఎందుకు చెప్పడం లేదు ఆయన కార్యాలయంలో ఆయన సంతకానికే రక్షణ లేకపోతే సామాన్యుడి పరిస్థితి ఏంటి వాలంటీర్లు సేకరిస్తున్న అత్యంత సున్నితమైన సమాచారం కూడా పక్కదారి పడుతోందనేదే

జనసేన లేవనెత్తిన అంశం ముఖ్యమంత్రి సంతకానికి రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటి అని మనోహర్ అన్నారు ఏ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఎస్ సి ఎస్ టీ బీసీ మైనారిటీ ఆత్మీయ సభలో పాల్గొన్నారు చిలకలూరిపేట నియోజకవర్గం నాయకులు మరియు కార్యకర్తలు నాదెండ్ల మనోహర్ పెంటేల బాలాజిని గజ మాలతో సత్కరించారు

గుంటూరు విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ అధ్యక్షులు కళ్యాణం శ్రీనివాసరావు గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు రాష్ట్ర కార్యదర్సులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర మైనారిటి నాయకులు కమాల్ చేనేత రాష్ట్ర అధ్యక్షులు చిల్లపల్లి శ్రీనివాసరావు నరసరావుపేట ఇంచార్జి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని మరియు రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మాణిక్యారావు రీజినల్ మహిళా కో ఆర్డినేటర్ పార్వతి నాయుడు చిలకలూరిపేట నియోజకవర్గం నాయకులు పెంటేల బాలాజి పాల్గొన్నారు.

# అరూర్ లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**శుభ తెలంగాణ** :వలిగొండ మండలంలోని ఆరూరు గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నియోజకవర్గం సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే విజయం అని అన్నారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షునిగా బుర్ర నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, కసుబ శ్రీనివాసరావు, బడుగు సత్యనారాయణ, తుమ్మల యుగంధర్ రెడ్డి, గుండు దానయ్య, బద్దం సంజీవరెడ్డి గూడూరు వెంకట్ రెడ్డి, పబ్బు శ్రీనివాస్ సామ రాంరెడ్డి, బెలిదే శ్రీనివాస్, వాకిటి



అనంతరెడ్డి, ఆరూరి నరసింహ, వనగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే ప్రజా సంక్షేమం

- బాచుపల్లి గ్రామంలో డోర్ టు డోర్
- కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ డిక్లరేషన్
- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాంతోజి నార్సింహా చారి

**శుభ తెలంగాణ** :కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని కందుకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాంతోజి నార్సింహా చారి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం

బాచుపల్లి గ్రామంలో డోర్ టు డోర్ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ డిక్లరేషన్ కార్యక్రమంలో కందుకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాంతోజి నార్సింహా చారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నార్సింహా చారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే ప్రజాసంక్షేమ పథకాలు అమలు అవుతాయని మరోసారి బీఆర్ఎస్ పార్టీలో గెలిపిస్తే ప్రజలకు అంధకారమే మిగులుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందని భూకబ్జాలు తప్ప ప్రజలకు ఏం మేలు జరిగిందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని ప్రచారమే తప్ప అభివృద్ధి జరిగింది ఎక్కడ కనిపించడం లేదని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీని తరిమికొడితే తప్ప తెలంగాణలో అభివృద్ధి సాధ్యం కాదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తెలంగాణలో ఉందని ఇప్పుడు టిఆర్ఎస్ 9 సంవత్సరాలలో అవినీతి కుంభకోణాల తప్ప జరిగిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు మద్దెల శ్రీశైలం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల వెంకటేష్, నవీన్ గౌడ్, కృష్ణ కుమార్, రాఘవేందర్, ముత్యాలు, ఇస్తారి, యాదయ్య, విజయ్, రామకృష్ణ, రాజు, ఎండి సయ్యద్, బాబా బుడోని మల్లేష్ ఊటు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలకు ప్లేట్స్ అందజేత.

- ట్రాన్స్కో ఏ ఈ గజవెల్లి.పరమాత్మ.
- బిఆర్ఎస్ మండల నాయకులు మందుల. ప్రవీణ్ ఆధ్వర్యంలో



**శుభ తెలంగాణ** :పడమర గూడురు అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మందుల.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్లేట్స్ ను అందజేశారు. గూడూరు మండల స్థానికుడైన గజవెల్లి పరమాత్మ హనుమకొండలో ట్రాన్స్కో ఏ ఈ విధులు నిర్వహిస్తున్నాడని సోమవారం ఆయన జన్మదిన వేడుకలు అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసి పిల్లలు,వారి తల్లుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మందుల ప్రవీణ్ మాట్లాడుతూ పోలేపాక రమక్క తో మాట్లాడుతూ అంగన్వాడిలో 25 మంది పిల్లలకు ప్లేట్స్ తో పాటు, మరుగుదొడ్లకు కావాల్సిన సామాన్లు,మరియు మరమ్మతులు కు కావలసిన ఖర్చు 4000 రూపాయలు అందిస్తానని తెలియజేయడంతో అంగన్వాడి టీచర్ రమక్క కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు.

# సిసి రోడ్ పనులు ప్రారంభించిన

- మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



**శుభ తెలంగాణ** : తుక్కుగూడలోని రావిరాల సీపీటీసీ నుండి ఓంకారేశ్వర టెంపుల్ వరకు వరకు నిలిచిపోయిన ఆర్ఎంబి రోడ్డు పనులను పునర్ ప్రారంభించడం జరిగిందని చైర్మన్ తెలిపారు.రోడ్డు పనులు పునర్ ప్రారంభించినందుకు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వారికి మున్సిపాలిటీ ప్రజల తరఫున తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధుమోహన్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా చెరువు సైడ్ ఉన్నటువంటి కాల్వకు సాసర్ డ్రైవ్ పనుల వెంటనే ప్రారంభించాలని ప్రయాణికుల ఇబ్బందులను పూర్తిగా తొలగించాలని చైర్మన్ తెలిపారు. తుక్కుగూడ మున్సిపాలిటీ నిరంతభివృద్ధిలో భాగంగా రావిరాల రెండో వార్డులోని పిట్టల రవి ఇంటి నుండి సలేకుల మల్లేష్ ఇంటి వరకు 750000 ఏడు లక్షల 50 వేల రూపాయలతో సీసీ రోడ్డు పనులను తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ గారు కౌన్సిలర్ వై శివకుమార్ గౌడ్ ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కాలనీవాసులు అంబోజి శ్రీకాంత్ యాదవ్, సౌకుంట్ల అశోక్, పిట్టల రవి చంద్రశేఖర్ పంతులు, బోధ శ్రీనివాస్ రెడ్డి, ఆర్.ఎం.పి డాక్టర్ ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుక



**శుభ తెలంగాణ** :జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకోని వలిగొండ మండల కేంద్రంలో పద్మశాలి నాయకులు అధ్వర్యంలో చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని దొంత శంకరయ్య మగ్గం షెడ్డులో చేనేత వృత్తిపై ఆధారపడి నివసిస్తున్న కార్మికులను శాలువాలతో సన్మానించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చేనేత నాయకులు మాట్లాడుతూ ఎంతో నైపుణ్యంతో కూడుకున్న వృత్తి చేనేత రంగమని, ప్రస్తుత కాలంలో చేనేత కార్మికులు సరైన ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వాలు పెద్ద ఎత్తున రాయితీలు కల్పించి చేనేత రంగాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తవుటం నరహరి, దొంత శంకరయ్య, గంజి నారాయణ, సాయిని యాదగిరి, ఐటిపాముల ప్రభాకర్, మిరియాల శ్రీనివాస్, రచ్చ సంతోష్ కుమార్, ఎక్కలదేవి శ్రీనివాస్, గంజి ఉపేందర్, దొంత శ్యామ్, కిరణ్, బొడ ఈశ్వర్, పిస్క సంతోష్, చేనేత కార్మికులు పాపని లక్ష్మయ్య, శేకర్, కిరణ్, లక్ష్మి, లావణ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన వద్దిరాజ్ గణేష్



**శుభ తెలంగాణ** :11వ డివిజన్ రంగంపేట నగరంలో కురిసిన తీవ్ర వర్షాలకు పలు కాలనీలు అతలాకుతలం కాగా 11వ డివిజన్ పరిధిలోని పోతన నగర్, రంగంపేట, సరస్వతి నగర్, కాపువాడ నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లగా పలువురు ముందుకొచ్చి బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణి చేస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం వద్దిరాజు గణేష్ ఆధ్వర్యంలో 11వ డివిజన్ ప్రజలకు అండగా 100 మందికి నిత్యావసర సరుకులను స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కష్టాల్లో ఉన్న ప్రజలకు మానవతవాదులందరు అండగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాలకుమ్మరి పరుశురాములు, గన్నారపు కామల్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పొనగంటి నిరంజన్, రేకులపెల్లి దేవి, మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి దీప్తి, యూత్ అధ్యక్షులు కట్కూరి నాగరాజుగౌడ్, సోషల్ మీడియా కార్యదర్శి నక్క వివేక్, ఆయేషా ఫాతిమా, జన్ను విద్య , తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

## పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్



**శుభ తెలంగాణ** :మండల లోని జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పలపాడు పాఠశాలలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ విద్యావిధానం గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్య కాషాయికరణ చేస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు.అంతే కాదు శాస్త్రీయ విద్యావిధానాన్ని అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సమాన విద్య అందించాలని డిమాండ్ చేశారు. సాధారణ ప్రజానీకం నుండి ప్రధాన మంత్రి మనవడి వరకు ఒకే రకమైన విద్యను అందించినప్పుడే శాస్త్రీయ విద్యావిధానం పూర్తిస్థాయిలో అమలైనట్లు అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు రేవంత్, ప్రకాష్, రంజిత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్‌బాబు యువగళం జైత్రయాత్రగా సాగుతోంది: మాజీ మంత్రి ప్రత్తిపాటి

- నేడు మాచర్ల నియోజకవర్గంలో ప్రవేశించిన యువగళం పాదయాత్ర ఘనంగా మా యువ నాయకుడు లోకేష్ కు స్వాగతం పలికారు: మాజీ మంత్రి ప్రత్తిపాటి



**శుభ తెలంగాణ** :యువనేత లోకేశ్‌బాబు యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా సాగుతోందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యాత్రలో లోకేశ్‌బాబుకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారని ప్రత్తిపాటి అన్నారు పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గ%శీ%లో నేటితో యువగళం పాదయాత్ర ముగియనుండగా మాచర్ల నియోజకవర్గంలో నేడు ప్రవేశించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో లోకేశ్‌బాబు ప్రజల కష్టాలు వింటూ కన్నీళ్లు తుడుస్తూ భవిష్యత్తుకు భరోసా ఇస్తున్నారని అన్నారు ఎండా వాన లెక్కచేయకుండా కొండలు గుట్టలు వాగులు వంకలు దాటుకుంటూ యువగళం మహా పాదయాత్ర నిర్విరామంగా కొనసాగుతోందని ప్రత్తిపాటి అన్నారు. లక్ష్యం దిశగా దూసుకుపోతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఐదు కోట్ల ప్రజల ఆశీస్సులతో జనగళమే యువగళమై సాగుతున్న ఈ యాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. జన ప్రభంజనంతో రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగుతున్న యువగళానికి ప్రజల నుంచి రోజురోజుకూ అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. జనసంద్రంగా సాగుతున్న యువగళం అధికార పార్టీ పెద్దలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుందని ప్రత్తిపాటి అన్నారు.

# పూరిల్లు దగ్ధం అయిన కుటుంబానికి ఎస్ ఎమ్ ఆర్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ జబివుల్లా , మిత్రులు ఆర్థిక సహాయం అందించారు



**శుభ తెలంగాణ** :యర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెం ఎస్సీ పాలెంలో సైదులు కుటుంబం ఒక పూరి గుడిసె లో జీవనం సాగిస్తున్నారు అయితే నిన్న కరెంట్ షాట్ సర్కిట్ తో పూరి గుడిసె అందులో ఉన్న సామాగ్రి మొత్తం పూర్తిగా దగ్ధంమై సైదులు కుటుంబానికి కట్టు బట్టలు తప్పా ఏమి మిగలలేదు . అయితే వెంకటాద్రి పాలెం నాయకులు మేకల వెంకటేశ్వర్లు ఈ విషయం తెలిసిన తక్షనమే ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండి ప్రజలకు ఏ ఇబ్బం వచ్చినా ముందుకు వచ్చి సహాయం అందించే ఎస్ ఎమ్ ఆర్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ జబివుల్లా గారికి తెలియ జేయగానే తన మిత్రుల తోకలిసి ఈ రోజు వెంకటాద్రిపాలెం ఎస్సీ పాలెం చేరుకొని పూర్తి గా ఇల్లు దగ్ధం అయిన సైదులు కుటుంబాన్ని కలిసి వారికి మనో ధైర్యాన్నిచ్చి మీకు అండగా మేముంటాం అంటూ ఎస్ ఎమ్ ఆర్ అధ్యక్షులు సయ్యద్ జబివుల్లా గ్రామస్తులతో పూర్తి సమాచారం తెలుసు కొని సైదులు కుటుంబానికి 50 %ఎస్త్ర% బియ్యం నిత్యవసర సరుకులను మరియు కుటుంబ సభ్యులకు బట్టలను అందించారు . ఎస్ ఎమ్ ఆర్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ జబివుల్లా మాట్లాడుతూ సైదులు కుటుంబానికి ఇలా జరగడం చాలా బాధాకరమని , ఇలాంటి ధీన పరిస్థితి లో ఉన్న కుటుంబానికి తమ వంతు సహాయం అందిస్తున్నామని ,అలాగే ప్రతి ఒక్కరూ స్పందించి మానవ దృప్రవంతో ఇలాంటి కుటుంబాలను తమ వంతు సహాయంగా తోచినంతలో మీవంతు సహాయం చేసి ఆదుకోవాలని సయ్యద్ జబివుల్లా కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సయ్యద్ జబివుల్లా తో పాటు ముస్లిం మైనారిటీ నాయకులు వలి , మరియు ఆర్యవైశ్య నాయకులు గోల్ల క్రిష్ణారావ్ బియం అందించారు , సాంబశివ డ్రసెస్ సాంబశివ, కుటుంబ సభ్యులందరికి బట్టలు ఏర్పాటు చేయడం జరిగింది ,మరియు అబ్దుల్ అహద్,రహంతుల్లా ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి గ్రామంలో మహాశక్తి పథకంపై టిడిపి మహిళా నాయకుల ప్రచారం



**శుభ తెలంగాణ** :యర్రగొండపాలెం మండలం మొగుళ్లపల్లి గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు గారి ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగు మహిళా నాయకురాలు రమణమ్మ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఇటీవల చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన మినీ మహానాడులో భాగంగా మహాశక్తి పథకంలో మహిళలకు అందే పథకాలను గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటే మంచి కార్యక్రమం



- ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయం
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభినందనీయం
- కూలీల కడుపులు నింపే కనికరం చూపి, దయాకర్ రావు తన ధాతృత్వం చాటుకున్నారు
- ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గంలోని ఉపాధి హామీ కూలీలకు లంచ్ బాక్సులను పంపిణీ చేసిన మంత్రి కెటిఆర్

**శుభ తెలంగాణ :**కడుపులు కొట్టడమే తప్పు, మరే మంచితనం కనుచూపు మేరలో కనిపించని ఈ రోజుల్లో నిరుపేదల, కూలీల కడుపులు నింపే కార్యక్రమం చేపట్టిన ఎర్రబెల్లి ట్రస్టు సేవలు శ్లాఘనీయం. ఆ ట్రస్టును విజయవంతంగా నడిపిస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉషా దయాకర్ రావు దంపతులు అభినందనీయులు. అంటూ రాష్ట్ర ఐటీ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కొనియాడారు. ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో 70వేలకుపైగా ఉన్న ఉపాధి హామీ కూలీలకు, కుటుంబానికి ఒక్కటి కాకుండా, ప్రతి ఒక్కరికీ ఒకటి చొప్పున లంచ్ బాక్స్, స్టీల్ వాటర్ బాటిల్, సెల్ ఫోన్ వంటి వస్తువులు పెట్టుకోవడానికి వీలుగా ఏర్పాట్లు ఉన్న ఒక బ్యాగ్ ను ఉచితంగా అందచేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభింప చేశారు. హైదరాబాద్‌లోని జిహెచ్ఎంసిలో ఈ కార్యక్రమం జరిగింది. పాలకుర్తి నియోజకవర్గం నుండి తరలి వచ్చిన పలువురు ఉపాధి కూలీలు కెటిఆర్ చేతుల మీదుగా ఆ లంచ్ బాక్సులను అందుకున్నారు. ఇదే సమయంలో అక్కడే ఉన్న మంత్రులు సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, జిహెచ్ ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మిల చేతుల మీదుగా కూడా కొందరు కూలీలకు లంచ్ బాక్సులను పంపిణీ చేయించారు.

ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ, ఎర్రబెల్లి దయాకర్ రావు ఏం చేసినా, వినూత్న కార్యక్రమాలు చేస్తుంటారు. ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ శిక్షణ, ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్ల పంపిణీ, యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల జారీ, కరోనా కష్ట కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ వంటి కార్యక్రమం ఏదైనా సరే, అది ప్రజలకు ఎంతో మేలు చేసేది, ఉపయోగపడేవిగా ఉంటాయన్నారు. తాజాగా చేపట్టిన ఉపాది కూలీలకు లంచ్ బాక్సుల కార్యక్రమం కూడా మానవత్వం తో కూడినదిగా కొనియాడారు. కూలీలను చులకనగా చూడకుండా, వారికి కూడా ఏదో చేయాలన్న సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శంగా, అనసరణీయంగా ఉందని అన్నారు. ఎర్రబెల్లి ట్రస్టును ఏర్పాటు చేసి, దాని ద్వారా ఈ కార్యక్రమాలు చేపడుతున్న మంత్రి దయాకర్ రావు, వారి సతీమణి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావులు అభినందనీయులన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం నుండి తరలి వచ్చిన పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గద్దర్ అన్న గారికి ఘన నివాళులర్పించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్

తెలంగాణ ఉద్యమంలో గద్దర్ అన్న పాడిన పాటలు మరువలేనివి కమిటీ సభ్యులు



**శుభ తెలంగాణ :**తొర్రూర్ డివిజన్ సోమవారం నాడు స్థానిక మున్సిపల్ కేంద్రం విశ్రాంతి భవనం ముందు తెలంగాణ అమరుల వీరుల స్థూపం వద్ద గద్దర్ అన్నకు పూలమాలతో ఘన నివాళులు అర్పించిన జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ కమిటీ సభ్యులు, ఈ సందర్భంగా అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో క్రియ శీల పాత్ర వహించి విద్యార్థులకు ప్రజలకు వారి పాటల ద్వారా ఉత్తేజా నిచ్చి, తెలంగాణ సాధించేందుకు కృషి చేసిన గాయకుడు విప్లవకారుడు గద్దర్ అన్నయ్యని ఈ సందర్భంగా గుర్తు చేశారు, కామ్రేడ్ గద్దర్ అన్న సేవలు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, రాష్ట్ర కమిటీ మెంబర్ గంధం బాలయ్య, మహబూబాబాద్ జిల్లా సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ గారవీరస్వామి,నవీన్, శ్రీనివాస్, కార్మికులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు,

## దాతల సహకారంతోనే వెంకటాపురం సేవా ట్రస్ట్ సేవలు.

వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న.



**శుభ తెలంగాణ :** దాతల సహకారంతోనే వెంకటాపురం సేవా ట్రస్ట్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండ యాకన్న అన్నారు. సోమవారం తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామంలో వెంకటాపురం సేవా ట్రస్టుకు ప్రతి నెల 41మంది గ్రామంలోని దాతలు అందిస్తున్న సహకారంతో నిరంతరం పేద భూమిలేని నిరుపేదలకు ఎన్నో రకాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలోని ఐదుగురు మహిళలకు నగదుతో పాటు మరో పదిమంది మహిళలకు వాటర్ క్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా కొండ యాకన్న మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు తమ ఇంటి వద్ద జరుపుకునే ఫంక్షన్లకు రెండు ఉచితంగా వాటర్ డ్రమ్ములు ఇవ్వడం జరుగుతుంది. గ్రామంలోని దాతల సహకారంతో గత ఐదు సంవత్సరాలుగా వెంకటాపురం సేవా ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, ఇక ముందు కూడా దాతలు సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలియజేస్తూ, ట్రస్ట్ కు సహకరిస్తున్న దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో బొలగాని శ్రీనివాస్ గౌడ్, జెట్టి శ్రీనివాస్, అశోక్, యాకేందర్, ప్రభాకర్, రమేష్, సోమన్న, విష్ణు,గుండాల సాయిలు, రామయ్య, వెంకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ బందు దరఖాస్తుకు కొత్తవారికి అవకాశం కల్పించాలి

- మైనార్టీ బందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించాలని గ్రీవెన్ సెల్ దరఖాస్తు అందజేత
- మైనార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ అమీర్



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ సోమవారం మైనార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ అమీర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు ప్రవేశపెట్టిన మైనార్టీ బందు దరఖాస్తులు చేసుకోవడానికి ఆప్షన్ లాగిన్ ను తక్షణమే ఓపెన్ చేయాలని గ్రీవెన్స్ సెల్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ అమీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు మైనార్టీల సంక్షేమం కొరకు పేద మరియు అర్హులైన ముస్లిం మైనార్టీలకు ఇటీవల లక్ష రూపాయల మైనార్టీ బంధు ఇవ్వడం జరుగుతుందని ప్రకటించి వారం రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు దరఖాస్తు చేసుకోవడానికి ఆన్లైన్లో ఆప్షన్ లాగిన్ ఓపెన్ కాకపోవడంతో లోన్ కి అర్హులైన పేద ముస్లిం సోదరీ సోదరీమణులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద మరియు మధ్య తరగతి ముస్లింలు మైనార్టీ బంధును దరఖాస్తు చేసుకోవడానికి మరోసారి అవకాశం కల్పించాలని కోరుతూ అదేవిధంగా గత ఆరు నెలల క్రితం మైనార్టీ కార్పొరేషన్ క్రింద లోన్ల కోసం అప్లై చేసుకున్న వారికే మైనార్టీ బంధు వర్తిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం మరియు మైనార్టీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఒక ప్రకటన చేయడంతో నిజమైన మరియు అర్హులైన మైనార్టీ సోదరీ సోదరీమణులు నష్టపోయే అవకాశం ఉందని తెలుపుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ల్లు పురాలోచన చేసి అర్హులైన వారు మైనార్టీ బంధును దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించి మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు కార్పొరేషన్ చైర్మన్ న్ని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ గఫార్,మహమ్మద్ గని, మహమ్మద్ జఫిరుద్దీన్, మహమ్మద్ సైదుల్లా మరియు యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది వెంటనే పర్మినెంట్ చేయాలి నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్

కరోనా సమయంలో వారు చేసిన సేవలు మరువలేనివి నేషనల్ హ్యూమన్ రైట్స్



**శుభ తెలంగాణ :**తొర్రూర్ డివిజన్ ఆగస్టు 07 సోమవారం నాడు స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా తొరూరు విశ్రాంతి భవనం ముందు అమరవీరుల స్థూపం వద్ద గత 32 రోజుల నుండి సుదీర్ఘంగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది కి సంఘీభావంగా తొరూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ కమిటీ సభ్యులకు సంఘీభావం తెలిపి వారిని ఉద్దేశించి,వారు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ సిబ్బంది వారి సమస్యలను వెంటనే పరిష్కరించి, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది,అంతేకాకుండా కరోనా సమయంలో ప్రాణలు సైతం లెక్కచేయకుండా కష్టపడి జయించిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు, వారి శ్రమ ఫలితంగా ఈరోజు స్లీపర్ కు 15,600, కారోబార్ 19500 ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, అంతేకాకుండా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి పది లక్షలు ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి వారిని ఆదుకోవాలని, 12 గంటల సమయం నుంచి 8 గంటల వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సోషల్ జస్టిన్ అధ్యక్షులు ఒగ్గు అమరేందర్, తెలంగాణ స్టేట్ ట్రెజరర్ శ్రీరాం నవీన్, రాష్ట్ర కమిటీ మెంబర్ గంధం లాలయ్య,మహబూబాబాద్ సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ గార వీరస్వామి,జిల్లా కమిటీ సభ్యులు నవీన్,రమేష్,ఉమేష్, శ్రీనివాస్, చర్లపాలెం శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు,అమ్మపురం కానాపురం, మడిపల్లి, చిన్న వంగర, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు,

## పిట్లం మండలంలోని పలు గ్రామ పంచాయతీల సంరక్షణ..




**శుభ తెలంగాణ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిన్న కొడప్ గల్ గోద్మేగాం రాంపూర్ కలర్ గౌరారం నూతన ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న గ్రామపంచాయతీలను ఎంపీడీవో వెంకటేశ్వర్లు సందర్శించారు సందర్భంగా వారు మాట్లాడుతూ పనుల నాణ్యతను పరిశీలించారు పంచాయతీ భవనం లోని అన్ని పనులు పూర్తిచేసుకుని ఉందని కావున ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆయా సర్పంచులు మరియు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎం పి ఓ బ్రహ్మం, ఏపీవో శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన హ్యూమన్ రైట్స్ కమిటీ



**శుభ తెలంగాణ :**ఈరోజు కురవి మండల నూతన ఎస్సై గోపి గారిని బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి నా హ్యూమన్ రైట్స్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్ మరియు ఉపాధ్యక్షులు రవికుమార్ ఇందులో భాగంగా రమేష్ మాట్లాడుతూ దేశంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన ఏదో ఒక అన్యాయం జరుగుతుందని దానిని అణిచివేయడానికి మరోచోట జరగకుండా ఉండడానికి మహబూబాబాద్ జిల్లాలో హ్యూమన్ రైట్స్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది కావున తమరు మాకు మీ సహాయ సహకృతాలు అందించవలసిందిగా కోరుకుంటున్నామని చెప్పడం జరిగింది. తదనంతరం ఎస్సై గారు మాట్లాడుతూ ఇక్కడ ఇలాంటి అన్యాలు జరిగిన గవర్నమెంట్ ఆఫీసులో గాని ఇతర గ్రామపంచాయతీలు గానీ జిల్లా నలుమూలల ఇలాంటి అక్రమాలు జరిగిన మీరు వెళ్లే వాటికి నేను సహకరిస్తానని హామీ ఇస్తూ ఎలాంటి విషయాలు ఉన్న మీరు మాకు సహకరించగలరు సత్యమేవ జయతే అని నినాదానికి ముందుకు తీసుకెళ్దాం అన్యాయాన్ని అరకట్టే దాంట్లో సహకరించగలరు అని చెప్పుకొచ్చారు ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ ఉపాధ్యక్షులు రవికుమార్ జనరల్ సెక్రెటరీ యువరాజ్ జిల్లా సభ్యులు గోపి మరియు జీ రమేష్ బి వినోద్ శంకర్ పాల్గొన్నార

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శుభ తెలంగాణ :**.2000-2001 సంవత్సర%శీ%కు సంబందించిన కంకరబోర్డ్ (%గ్లూూూ% )పూర్వ విద్యార్థుల సమ్మేళనం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కురవి రోడ్ లోని వీరభద్ర బంక్వెస్ట్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల దశ లోని అనేక సన్నివేశాలను గుర్తు చేసుకుని మాట్లాడటం జరిగింది. నాటి గురువులు అయిన సైదులు,వీరమళ్ళు, నారాయణ లను సన్మానం చేయడం జరిగింది. అనంతరం గ్రూప్ ఫోటో దిగడం జరిగింది... ఈ కార్యక్రమంలో విద్యార్థి ని విద్యార్థులు %వీణ% పాషా, దార్ల శివరాజ్, ఇనుగుర్తి సుధాకర్, బేతు సంజీవ్, దర్శనం రామకృష్ణ,పట్ల గంగన్న జ్యోతి, సరిత అన్నపూర్ణ, జాన్సీ,ఆసీమ, రజిత, లావణ్య, షఫీ, వెంకటాచారి, మాధవి వసీమ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం.

ప్రభుత్వ వైద్యురాలు సోను.



**శుభ తెలంగాణ :**తల్లిపాలలో నవజాత శిశువులకు రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు అనేక రకాల ఆరోగ్య లక్షణాలు ఉంటాయని తొర్రూరు ప్రభుత్వ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ సోను అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లి అంగన్వాడీ కేంద్రంలో సోమవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పిల్లలకు బాలింతలకు గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోను మాట్లాడుతూ తల్లిపాలలో నవజాత శిశువులకు రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు అనేక రకాల ఆరోగ్య లక్షణాలు ఉంటాయని అన్నారు. కాబట్టి తల్లిపాలను అమృతంతో సమానం అని అంటారు. బిడ్డపుట్టిన తర్వాత అరగంటలోపు వచ్చే పాలను ముర్రుపాలు అంటారని, ఇవి పుట్టిన శిశువుకు ఖచ్చితంగా ఈ పాలను పట్టాలని సూచించారు. తద్వారా రోగనిరోధకశక్తి పెరుగుతుందని వివరించారు. వీటిలో మాంసకృత్తులు, విటమిన్ ఏ ఉంటుందని... బిడ్డకు వ్యాధులు రాకుండా జీవితకాలం కాపాడుతాయని... శిశువు పేగులను శుభ్రం చేసి మల, మూత్ర విసర్జనకు తోడ్పతాయని, ఆరునెలల వరకు బిడ్డకు తప్పనిసరిగా ప్రతిరోజు మూడు నుంచి పది సార్లు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఏఎన్ఎం సుభాషిని, పంచాయతీ కార్యదర్శి శోభ, అంగన్వాడి టీచర్లు ఉదయశ్రీ, అరుణమ్మ, సుజాత, ఆశ వర్కర్ ఉమా, అంగన్వాడి ఆయాలు మరియు తల్లులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు గదారి కిషోర్



**శుభ తెలంగాణ :** తుంగతుర్తి మండలం తుంగతుర్తి కార్మిక సంక్షేమ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో బీ ఆర్ టి యూ తుంగతుర్తి మండల భవన నిర్మాణ కార్మిక యూనియన్ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ భీమా పథకాల పై అవగాహన కల్పించిన తుంగతుర్తి నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ పి.ఏ.సి. ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ గారు ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితే బడుగు బలహీన వర్గాల బతుకులు బాగుపడతాయని ఆనాడు కేసీఆర్ ఏ రకంగా అయితే ఆలోచించారు ఈ నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక కార్మిక సంక్షేమం కోసం అనేక సంక్షేమ బీమా పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది అందులో భాగంగానే ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ బీమా పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా దశాదిశా నిర్దేశం చేస్తూ అందరికీ అందే విధంగా చూస్తూ అంబేద్కర్ స్ఫూర్తి తో కార్మిక శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్నటువంటి ఏకైక నాయకుడు ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ రే అన్నారు. ఈ నియోజకవర్గంలో పనిచేస్తున్నటువంటి, నిర్మాణరంగం, రవాణా రంగమే కాకుండా వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు చేయూతని అందిస్తూ ఆయా సందర్భాలను సారంగా వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో నిర్మాణ రంగంలో పనిచేస్తున్నటువంటి నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికుల కోసం గతంలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డ్స్ వెయ్యి మందికి ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో ఇప్పించడం జరిగింది అన్నారు అదేవిధంగా ఇప్పుడు ఎమ్మెల్యే నియోజకవర్గంలోని మరొక 500 ల మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులకు అవకాశాన్ని కల్పించారని అన్నారు విధి నిర్వహణలో ఏదయినా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది కాబట్టి పనిచేసే ప్రతి కార్మికుడు లేబర్ ఇన్సూరెన్సు కలిగి ఉండాలని, ఈ లేబరేషన్స్ కాడనేది 18 నుండి 58 సంవత్సరాల స్త్రీ, పురుషులకు వర్తిస్తుందని వాటి ద్వారా వచ్చే సంక్షేమ భీమా పథకాలను ప్రతి ఒక్కరు పొందాలన్నదే ఎమ్మెల్యే ఆకాంక్ష వారి ఆకాంక్ష మేరకు ప్రతి ఒక్క కార్మికుడు కూడా విధిగా భావించి లేబర్ ఇన్సూరెన్స్ కార్డు కలిగి ఉన్నట్లయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి వచ్చేటువంటి సంక్షేమ పథకాలు మరియు బీమా పథకాలు అందుతాయని అన్నారు అనంతరం నాయకులు, కార్మికులందరు సీఎం కెసిఆర్ , ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బీఆర్టియు మండల ఉపాధ్యక్షులు గడ్డం సోమేశ్, కుంభం మహేష్,తునికి సాయిలు బొంకూరి శ్రీను ప్రధాన కార్యదర్శి కోడిదల వెంకన్న కూరపాటి సోమేశ్, ఏషామల్ల సుధాకర్, సి హెచ్ వెంకన్న జలేందర్, మహేందర్ జయమ్మ, రమణమ్మ, సాయమ్మ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ మరణం తీరని లోటు

- గద్దరన్నకు ఘన నివాళులర్పించిన బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ యుద్ధ నౌక,ప్రజా గాయకుడు,తెలంగాణ పోరాట యోధుడు, అట్టడుగు వర్గాల ప్రజా గొంతుక, గద్దర్ మరణం తీరని లోటని ఆయన ఆత్మ కు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ప్రగాఢ శానుభూతిని ప్రకటించారు బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వన్నం రామారావ్, రెంటాల బుచ్చిరెడ్డి, మేకల రాజు, పూసులూరి వెంకన్న, నిమ్మల సోమిరెడ్డి, భీమనపల్లి యాదగిరి, కుక్కల ఎల్లయ్య, భూక్యా బూడియా బాపు సీత్యా, ఇస్లావత్ రాజు,బానోత్ శంకర్,ఈసం ఏసు, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇచ్చినా, తీసుకున్న పీడి యాక్ట్.

ఎమ్మెల్యే బానోత్.శంకర్ నాయక్.



**శుభ తెలంగాణ :**దళిత బంధు,బీసీ బందు, ముస్లిం బందు, గృహలక్ష్మి, పథకాల కొరకు లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేసి వారి లిస్ట్ మండల కమిటీ ఎంపిక చేసి వారి లిస్టును త్వరగా కమిటీల వైస్ గా సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు అందరూ కలిసి గ్రామ గ్రామాన కష్టపడి వారి ఎంపికను త్వరగా పూర్తిచేసి అందివాలని ఎమ్మెల్యే బానోత్. శంకర్ నాయక్ పత్రికా సమావేశంలో తెలియజేశారు. శంకర్ నాయక్ మాట్లాడుతూ పథకాలలో ఒక్క పథకం మాత్రమే ప్రతి లబ్ధిదారునికి వర్తిస్తుందని ఒక పథకంలో బీసీ బందు గాని దళిత బంధు గిరిజన బంధు గృహలక్ష్మి బంధాలలో ఏ ఒక్క పథకం లబ్ధిదారుకి చేరిన కూడా వేరే పథకం వర్తించదని సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన గ్రూపుల మాదిరిగా చేయకుండా అందరిదీ కెసిఆర్ గ్రూప్ మాత్రమే అని వేరే గ్రూపులు పెట్టుకుని చేయకూడదని ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాల అందరికీ అందే విధంగా గ్రామ గ్రామాన రాత్రి పగలు తేడా లేకుండా తిరగాలని మండల బాడీకి గ్రామ బాడి లకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. పథకాలు పొందడానికి గ్రామాలలో కానీ మండలాలలో కానీ ఏ ఒక్కరికి కూడా డబ్బులు ఇవ్వరాదని ఇస్తే కఠిన చర్యలు తప్పవని ఇచ్చినవారు అయినా తీసుకున్న వారైనా ఇరువురిపై పీడియాక్ కేసు నమోదు చేస్తామని ఎమ్మెల్యే శంకర్ నాయక్ తెలియజేశారు సమావేశంలో జిల్లా కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, టౌన్ అధ్యక్షులు చిదురి వెంకన్న సీనియర్ నాయకులు జలగం సంపత్ రావు పాంకుడోత్ కటార్ సింగ్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం పెసర శివ, నవీన్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్దర్ మరణం తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి



**శుభ తెలంగాణ :** ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమ నేత గద్దర్ మరణించడం బాధాకరమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు, ప్రజాకళలు, జానపదం ఉన్నంతకాలం, ప్రజా కవి గద్దర్ పేరు నిలిచి ఉంటుందని ప్రజల హృదయాల్లో తన ఆటపాటలతో చైతన్య రగిలించాలని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లేంకి ధన్ రాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు

- గొర్రెలకు నోరు వాపు టీకాలు( బ్లూ టంగ్ )
- పశువులకు నట్టల టాబ్లెట్లు



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. మండలంలో గంధం పల్లి పశువైద్యశాల పరిధిలో జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు గంధంపల్లి కొత్తపేట గ్రామాలలో వేయడం జరిగింది ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఉచితంగా,పశువులకు నెలరోజుల పాటు గాలికుంటు టీకాల కార్యక్రమం జరుగుతుందని కావున రైతులందరూ టీకాలు వేయించుకోవాలని సూచించారు. అలాగే మంగళవారం ఒకటో తారీకు నుంచి ఉచితంగా పశువులకు నట్టల నివారణ నట్టల టాబ్లెట్లు అలాగే గొర్రెలకు నోరు వాపు( బ్లూ టంగ్ )టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మీ పశు వులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయించుకోవాలని అలాగే గొర్రెలకు నోరు వాపు టీకాలు బ్లూ టంగ్ వేయించాలని గొర్రెల పెంపకం దారులకు సూచించారు కాబట్టి మీ పశువులని గొర్లని రోగాల వివిధ వ్యాధుల నుండి బారి పడకుండా కాపాడుకోవాలని సూచించారు.ప్రతి బుధవారం కుక్కలకు వ్యాక్సిన్ వేస్తున్నామని తెలిపారు.మీ పశువులకు గొర్రెలకు మేకలకు ఏమైనా ప్రాబ్లం ఉంటే గంధంపల్లి హాస్పిటల్ రావాలని మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ధారావత్ సరిత, గోపాలమిత్ర రామసహాయం ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు...




**శుభ తెలంగాణ :**పిట్లం చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి %డ% ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు లోక సంతోష్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత పరిశ్రమ వుంది.చేనేత పరిశ్రమ నేడు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఉపాధి లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. కార్మికులకు శిక్షణ ఇప్పించి వారికి ఉపాధి కల్పించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మరగల వేణు, చుక్క శ్రీనివాస్, గూడ వెంకటేష్, చెవుల శ్రీనివాస్, చుక్కల తీర్థం శంకర్, గుర్రపు బాలరాజు మరి చేనేత సంఘం సభ్యులు లోక మనోహర్, సుభాకర్,గూడ నర్సింలు,గుర్రపు నారాయణ,విఠల్ వెంకటరమణ, ప్రేమ్, నవీన్, వెంకన్న,శేఖర్,రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ లో తల్లి పాల వారోత్సవాలు




**శుభ తెలంగాణ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో సోమవారం పోషణ్ అభియాన్ లో భాగంగా తల్లి పాల వారోత్సవము నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు తల్లిపాల విశిష్టత ను వివరిస్తూ.. పోషక ఆహారాలపై అవగాహన కల్పించారు.అనంతరం గర్భిణీలకు సీమంతాలు, 6 నెలలు నిండిన చిన్నారులకు బాలామృతం తో అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత,ఎసిడిపివో జ్యోతి,సూపర్ వైజార్ శ్రీదేవి, ఏ.యన్.యం సుజాత, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్స్, గర్భిణీ స్త్రీ లు, బాలింతలు పాల్గొన్నారు.

# గద్దర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**శుభ తెలంగాణ :**సిపిఐ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు గూగులోతు రామ్ చందర్. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల పైన ప్రజా సమస్యల పైన జరిగే ఉద్యమాలకు గద్దర్ గారి స్వరం ఆయుధంగా మారిందని. అలాంటి గొంతుక మూగబోవడం ఉద్యమాలకు తీరనిలోటని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోతు రామ్ చందర్ అన్నారు. ప్రజా కళాకారుడు ప్రజా యుద్ధ నౌకాగా ఖ్యాతి గడించిన గద్దర్ నేటి తరం కళాకారులకు ఆదర్శమన్నారు గద్దర్ గారి మృతి పట్ల టేకులపల్లి మండల కౌన్సిల్ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు

# ఆదివాసీల హక్కుల రక్షణకై పోరాడుదాం- ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం పిలుపు




**శుభ తెలంగాణ :**..ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం బయ్యారం మండలంలో నీ బాలాజీ పేటలో దబ్బా రంగయ్య అధ్యక్షతన సదస్సు జరిగింది. ఇక సదస్సులో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం మహబూబాబాద్ జిల్లా నాయకులు చింత వెంకన్న మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు నుండి మొదలుకొని బీర్సా ముండా. కొమరం భీమ్. గంటం దొర. మల్లు దొర. లింగన్న. బాటన్న .కోటన్న తదితర ఆదివాసి తెగల పోరాటాల ఫలితంగా పేష చట్టం వన్ ఆఫ్ సెవెంటీ చట్టం. 2006 అటువక్కుల చట్టం సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఆదివాసీల హక్కులకు రక్షణగా ఉన్నచట్టాలను కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు.అమలు చేయకుండా హక్కులను నిర్వీర్యం చేస్తూ సవరణల పేరుతోఆదివాసీలను నిరాశ్రయులను చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఖనిజ సంపదను అటవీ సంపదను కట్టబెట్టుటకు బిజెపి ప్రభుత్వం 2022 అటవీ హక్కుల సంరక్షణ నియమాల పేరుతో చట్టాన్ని తీసుకువచ్చి ఆదివాసి హక్కులను కాలరాస్తుందని అన్నారు. దేనికి వ్యతిరేకంగా ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని ఆదివాసీలకు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కొత్త రామదాసు. ఖుషిని వెంకన్న. ఏర్ని వెంకటేష్. చిర్రా వెంకన్న. చిర్ర నరేష్. కొప్పుల కృష్ణ. కొత్త సికేస్. ఏర్నచమ్మ. కొత్త సీత. జక్క సరూప. చిర్రా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గం మరో సిద్దిపేట గాజ్వేల్ ల అభివృద్ధి చెందలంటే అది ఉప్పల వెంకటేష్ గారి తోనే సాధ్యం :రుద్రాక్షల శ్రీను అందుగుల



**శుభ తెలంగాణ :**కల్వకుర్తి నియోజకవర్గం కొన్ని ఏండ్ల నుంచి ఎ నాయకుడొచ్చిన ఎ పార్టీ వచ్చిన అభివృద్ధి చెందలేదు తలకొండ పల్లి మాడలానికి చెందిన ఒకే ఒక్క నాయకుడు ఉప్పల వెంకటేష్ గారు అనేక కార్యక్రమాలు పేద ప్రజలకు గృహ నిర్మాణం విద్య వైద్యం పేద ప్రజల మరణాలకు అర్థిక సహాయం ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకెన్నో కార్యక్రమాలు వున్నాయి ఎ పదవి లేకున్నా ఇన్ని చేసే నాయకుడు ఉంటే కల్వకుర్తి నియోజగవర్గ ప్రజలు ఒక్కసారి ఎమ్మెల్యే గా అవకాశం ఇస్తే మరో సిద్దిపేట గగ్వేల్ ల కల్వకుర్తి నియోజకవర్గం కావడం కాయం

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com